నవతెలంగాణ

మహబూబ్‌నగర్

శుక్రవారం | ఆగస్టు 30, 2024 | www.navatelangana.com

అప్పులు బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ -బాలానగర్

చిల్లర అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ మండల కేంద్రంలో పెద్దాయపల్లి వద్ద చోటు చేసుకున్నది.మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ గ్రామానికి చెందిన రాములు 38 సంవత్సరాలు చిల్లర అప్పులు చేసి వాటి బాధ భరించలేక బుధవారం రాత్రి బాలా నగర్ మండలం శివారులో జాతీయ రహదారి ప్రక్కన ఆటో పక్కన పెట్టి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాలానగర్ ఎస్ఐ తిరుపాలి కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామానికి నివాసి.రాజాపూర్ అత్తగారి ఇంటిలో ఇంట్లో నివాసం ఉంటూ బతుకు తెరువు కోసం అత్త ఆటో ఇప్పియడంతో మళ్లీ చిల్లర అప్పులు చేశారు.దీంతో వాటి బాధ భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారని భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు శవాన్ని ఎస్సై తిరుపాల తెలిపారు.

సెప్టెంబర్1న పాలమూరు సాహితి అవార్డు ప్రదానోత్సవం

మహబూబ్ నగర్ : తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత పద్నాలుగు సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితాసంపుటాలకు పురస్కారాలను అందజేస్తున్నది. 2023సంవత్సరానికిగాను ప్రముఖ కవి డాక్టర్ బాణాల శ్రీనివాసరావు రచించిన "రాత్రి సింఫని" కవితాసంపుటి ఎంపికైనట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు ఐదువేల నూట పదహార్ల నగదు బహుమతిని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోగల కాళోజీ హాల్ లో సెప్టెంబర్ 1 న ఉదయం పది గంటలకు నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు విచ్చేస్తారని తెలిపారు. జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారన్నారు.,విశిష్ట అతిథిగా ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్, ఆత్మీయ అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొంటారన్నారు.

సీపీఎస్ యూపీఎస్ వద్దు ఓపిఎస్సే అమలు చేయాలి

- టీఎస్ యూటీఎఫ్.రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య



నవతెలంగాణ-జడ్చర్ల

సీపీఎస్ యూపీఎస్ వద్దు ఓపిఎస్సే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్.రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జడ్చర్ల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్చర్ల పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి పదవీ విరమణ కార్యక్రమానికి హజయ్యారు.అనంతరం ఆయన టీఎస్‌యూటీఎఫ్. ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం మసిపూసి మారేడు కాయ చేసి ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ ను కొనసాగిస్తూ కంటి తుడుపు చర్యగా యూపీఎస్ అమలును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తన మేనిఫెస్టో హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1 రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీయి.జె.ఏసి.)ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని అన్ని ఉపాధ్యాయ సంఘాలు,ఉద్యోగ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకటేష్,ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్, రాష్ట్ర కమిటి సభ్యులు ఎన్.కిష్టయ్య,యూటీఎఫ్ సీనియర్ నాయకులు రామ దాసు,జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి,ఆర్.నర్సిములు,జిల్లా కార్యదర్శి మన్యం, జడ్చర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేష్, కృష్ణ, మిడ్జిల్ మండల అధ్యక్షులు వెంకటయ్య,రాజపూర్ మండల అధ్యక్షులు నాగయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్ పై జెడ్పి సీఈవో విచారణ



నవతెలంగాణ -జడ్చర్ల

మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్ పై జెడ్పి సీఈవో గురువారం విచారణ జరిపారు. జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ సొంటే రాజయ్య , శానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్ పై జెడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి విచారించారు. అనంతరం కార్మికులతో రాతపూర్వకంగా విచారణ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు పలు విషయాలను విచారణ అధికారి దృష్టికి తెచ్చారు. ప్రధానంగా కమిషనర్ రాజయ్య ఏకపక్షంగా కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నాడని, యూనియన్ నాయకుడిని ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశానని, పదిమంది కార్మికులను కూడా క్రమశిక్షణ చర్యల కింద తొలగించానని బెదిరిస్తున్నాడని , సానిటరీ ఇన్స్పెక్టర్ నాగేష్ అసభ్యంగా మహిళా కార్మికుల పట్ల అమానుషంగా మాట్లాడుతున్నాడని తెలిపారు. అసభ్య పదజాలాల తో ఒసేయ్ , ఒరేయ్ అంటూ దుర్భాషలాడుతున్నడని తెలిపారు.సెలవులు ఇవ్వడం లేదని. చని పోయిన, పెళ్లిల్లుఉన్న ,పేరంటాలున్న సెలవులు ఇవ్వకుండా, మీకు సెలవులే లేవని బెదిరిస్తున్నాడని తెలిపారు. విధుల్లో నుండి తొలగిస్తానని వేధిస్తున్నాడని విచారణ కమిటీ ముందు వారి బాధలు వ్యక్తం చేశారు .పట్టణ పెరుగుదలకు అనుగుణంగా జనాభా విపరీతంగా పెరుగుతున్నప్పటికీ శానిటేషన్ విభాగంలో కార్మికులను పెంచకపోగా, కామాటిలు గా ఉన్న వారిని ఇతర విధుల్లో నియమించి, అక్రమ పద్ధతుల్లో నియామకాలు చేశాడన్నారు. పిఎఫ్ డబ్బులు వారి ఖాతాలో వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. మహబూబ్నగర్, వనపర్తి ,భూత్పూర్ మాదిరిగా ఒక పూట ఎనిమిది గంటల పనిని అమలు చేయకుండా ,రెండు పూటలా పని విధానం వల్ల నాలుగు సార్లు ఇంటికి పోయివిధులకు రావడం వల్ల రోజుకు 100 రూపాయలు ఒక కార్మికుడికి నెలకు 3000 రూపాయలు ఖర్చు అవుతుందని, ఒకపూట పని విధానం ప్రవేశపెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. మహిళా కార్మికుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా డెలివరీ అయిన ,బాలింతల కు సెలవులు ఇవ్వడం లేదని వారు తెలిపారు. పండగ సెలవులు, జాతీయ సెలవులు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ఇట్టి విషయాలన్నీ కలెక్టర్ దృష్టి తీసుకుపోతానని విచారణ అధికారి జెడ్పి సీఈఓ వెంకట్ రెడ్డి, సిసిరవికుమార్ గార్ల యూనియన్ నాయకులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ ,మున్సిపల్ యూని యన్ నాయకులు కృష్ణ, మహేష్ ,విజయ్ సాగర్ ,కేశవులు, రాజు, రమేష్ అంజమ్మ ,దేవమ్మ, లక్ష్మమ్మ ,జంగమ్మ స్వరూప తదితరులు విచారణ అధికారి ముందు రాతపూర్వక వినతి పత్రాలు అందజేశారు.

సెట్విన్ శిక్షణతోనే నిరుద్యోగులకు లబ్ధి

- త్వరలోనే జడ్చర్ల కేంద్రంలో సెట్విన్ శిక్షణ కేంద్రం.
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

నవతెలంగాణ-జడ్చర్ల

సెట్విన్ శిక్షణతోనే నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. జడ్చర్ల కేంద్రంలో త్వరలోనే ఏర్పాటు చేయనున్న సెట్విన్ శిక్షణ కేంద్రానికి భవనాన్ని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ,సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,చంద్రమౌళి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ సెట్విన్ శిక్షణ కేంద్రం ద్వారా నియోజకవర్గంలోని ఎంతో మంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందన్నారు.జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న పోలేపల్లి సెజ్ లోని వివిధ కంపెనీలకు నిరుద్యోగులను ఉపాధి కోసం పంపిస్తే వారికి సరైన నైపుణ్యాలు లేవన్నారు. దీంతో వారిని చేర్చుకోవడం లేదన్నారు.అందుకుగాను జడ్చర్ల నియోజకవర్గంలో ఒక సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఎంతోమంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరు తుంద న్నారు. ఆలోచించి నా మిత్రులు చైర్మన్ గిరిధర్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టామన్నారు.ఈ సెట్విన్ శిక్షణ కేంద్రంలో స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య, హార్డ్వేర్, బ్యూటీషియన్, కటింగ్ అండ్ టైలరింగ్ లాంటి కోర్సులతో పాటు నిరుద్యోగుల ఆసక్తిని బట్టి మరిన్ని కోర్సులను చేర్చి వారికి శిక్షణ అందించడానికి కృషి చేస్తానని అన్నారు. తొందరలోనే ఈ యొక్క భవ నాన్ని సిద్ధం చేసి సెట్విన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. నియోజక వర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసు కోవాలని కోరారు.



వెలగని వీధిదీపాలు

- వెలిగేది ఎప్పుడో కొన్నిచోట్ల అసలు లైట్లే లేవు.
- కొన్నిచోట్ల పట్టా పగలే వీధి దీపాలు జిగేల్ మంటు వెలుగులు
- పట్టించుకోని ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు



వీధులలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఒకవేళ లైట్లను బిగించిన ఎప్పుడు వెలుగుతాయో ఎప్పుడు ఆరిపోతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొన్నది. రాజుల సొమ్ము రాళ్లపాలు అను చందంగా కొన్ని గ్రామాలల్లో వీధిలైట్లు పట్ట పగలే వెలుగుతుంటే బందు చేసే స్విచ్లు ఉండవు. ప్రభుత్వ కార్యదర్శుల పాలనతో గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేదు.12 కాలనీలో కరెంట్ లేక చిమ్మచికటీలో ఉంటు జీవనం సాగిస్తున్నామని వంగూరు కాలనీ వాసులు తెలిపారు.

నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీలున్నారు.10 గ్రామాలల్లో విద్యుత్ లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామాల ప్రజలు తెలిపారు.గ్రామాలల్లో అధికారులు కార్యదర్శుల నిర్లక్ష్యం కారణంగా వీధులలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని తెలియజేస్తున్నారు. ఒకవేళ లైట్లను బిగించిన ఎప్పుడు వెలుగుతాయో ఎప్పుడు ఆరిపోతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది అని అంటున్నారు. రాజుల సొమ్ము రాళ్లపాలు అను చందంగా కొన్ని గ్రామాలలో వీధిలైట్లు పట్ట పగలే వెలుగుతుంటే బందు చేసే స్విచ్లు ఉండవు ఎవరు కూడా శ్రద్ధ పెట్టి బంధు చేయడానికి ముందుకు రానే రారు అని అంటున్నారు. ప్రత్యేక అధికారులు కార్యదర్శులు పర్యవేక్షణ చెయ్యకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనికి నిదర్శనం అని తెలుస్తోంది.కొన్ని గ్రామాలలో పగలు రాత్రి చేయడానికి ప్రత్యేక లైనులు స్విచ్ లను ఎంసీబీలను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరి ష్కారం దొరుకుతుందని అంటున్నారు. ప్రభుత్వం నిరంతరం విద్యుత్తును అందించడానికి వేల కోట్ల ద్వేషిస్తున్న విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారు. గత ఐదు ఆరు నెలల నుంచి వీధి దీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్న సంగతి ప్రత్యేక అధికారులకు కార్యదర్శులకు తెలియదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వంగూరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున శ్రీ గెల్వాలాంబ మాత బోనాల పండుగ ఉందన్న సంగతి కూడా అధికారులు ప్రజా ప్రతినిధులు మరిచిపోయారని అంటున్నారు. శ్రీ గెల్వాలాంబ మాత బోనాల పండుగ సగం మాత్రమే లైట్లను ఏర్పాటు చేశాం.మీగతా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేసి ఆన్ ఆఫ్ స్విచ్ లను ఎంసీబీ లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు

సరిపడ లైట్లను త్వరలో ఏర్పాటు చేస్తా

గ్రామాలల్లో కొన్ని గ్రామాల్లో విధిలైట్లు తక్కువగా ప్రభుత్వం నుంచి వచ్చాయి.మండల కేంద్రంలోని పలు కాలనీలో కరెంట్ లేవు. త్వరలో కరెంట్‌ను అయా కాలనీలో విధిలైట్లను ఏర్పాటు చేసి గ్రామాల సమస్యలను పరిష్కరిస్తా .

రమేష్ , వంగూరు మండల గ్రామపంచాయతీ కార్యదర్శి

గ్రామపంచాయతీ వార్డుల వారిగా ఓటర్ జాబితా సిద్ధ ం చేయండి

- కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

గ్రామ పంచాయతీ వార్డువారిగా తయారు చేసే ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్ల కుండా చూసుకోవాలని , ఓటరు జాబితాకు సంబం ధించిన మ్యాపింగ్ ను నెలాఖరులోపు పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధి కారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటరు జాబితా తయారీ,పోలింగ్ కేంద్రాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో ఓటరు జాబితా మ్యాపింగ్ 76 శాతం పూర్తయిందని, తక్కిన 24 శాతాన్ని ఈ నెల 31 లోపు పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఇందుకుగాను జిల్లా స్థాయిలో ఎలక్షన్ సెల్‌ను ఏర్పాటు చేయాలని, మ్యాపింగ్ పై ప్రతి రోజు ప్రోగ్రెస్ ను తనకు పంపించాలని ఆదేశించారు. ఓటరు జాబితా తయారీ ,ప్రచురణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని , వార్డు వారి గా తయారు చేసే ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని, ముఖ్యంగా ముసా యిదా ఓటరు జాబితా ప్రచురణకు ముందే అన్ని సరిచూసుకొని పారదర్శకంగా ఉండేలా ఓటరు జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పారు . అంతకు ముందు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని, ఓటరు జాబితా మ్యాపింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వచ్చే నెల 5 నాటికి పూర్తి సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఓటరు జాబితా తయారీ ప్రచురణలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వివరాలను వచ్చే నెల 10 న నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని , అప్పటివరకు ఎంపీడీవోలు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏమైనా మార్పు,చేర్పులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ ముకుంద రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి పార్థసారథి, జడ్పీ సీఈవో వెంకటరెడ్డి, ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

ఉద్యోగులు శారీరక మానసిక దృఢత్వం కలిగి ఉండాలి : కలెక్టర్ విజయేందిర బోయి

ఉద్యోగులు ఎల్లప్పుడూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉండేందుకు వ్యాయామం ,క్రీడలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు.హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యం అవసరమని, ఇందుకుగాను ప్రతిరోజు వ్యాయామం చేయాలని,క్రీడల్లో పాల్గొనాలన్నారు. అలాగే నెలలో కనీసం ఒక్కసారైనా క్రీడల ద్వారా చైతన్యం పొందాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకోసం వ్యాయామం చేయడం, నడకను ఆటలవారు చేసుకోవాలని వీటిని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని చెప్పారు. కనీసం నెలకు ఒకసారైనా ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ప్రతిరోజు బ్యాడ్మింటన్, టెన్నిస్ వంటి ఆటలలో పాల్గొనాలన్నారు. అప్పుడే మానసికంగా, శారీరకంగా సామర్థ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. వీటితో పాటు, సాంప్రదాయ ఆటలు, మ్యూజికల్ చైర్ వంటి వాటిని పట్ల ఆసక్తి పెంచుకోవడమే కాకుండా, వాటిలో పాల్గొనాలని పి లుపు ని చ్చా రు. ఈ స ంద ర్భ ంగా కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, డిఆర్‌డి ఓ నరసింహులు, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను బహుకరించారు .



షరతులు లేకుండా బేసరత్తుగా 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

షరతులు లేకుండా బేసరత్తుగా 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి తెలంగాణ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో రెండు లక్షల వరకు రైతులు తీసుకున్న అప్పులను మాఫీ చేస్తామని వాగ్దానం చేసిందన్నారు. వాగ్దానంలో భాగంగా ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణాలను మాఫీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని చెప్పారు.కానీ 50శాతం రైతులకు మాత్రమే రుణాలు మాఫీ అయ్యాయని, ఎలాంటి షరతులు లేకుండా బేసరత్తుగా 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అడిగిన ప్రతి రైతుకు కొత్తగా రుణాలు అంద జేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ రైతులు బ్యాంకుల చుట్టూ వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి కాళ్ళు అరిగిపోయేలా తిరుగుతున్నారని తెలిపారు.తమ అప్పులు మాఫీ అయితావో లేదని రైతులు అన్నారు. బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో అప్పుల మాఫీ విషయంలో స్పష్టతనివ్వాలని. రేషన్ కార్డును పరిగణన లేకుండా అప్పు తీసుకున్న రైతులందరికీ రుణ విముక్తులను చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులందరికీ పాసుబుక్కులు ఇవ్వాలని, పార్ట్ బి లో పెట్టిన వారందరికీ కొత్తగా పాస్ బుక్‌లు ఇచ్చి కొత్తగా రుణాలు అందజే యాలన్నారు. రైతు భరోసా తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల రుణమాఫీ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అప్పుల మాఫీ విషయంలో స్పష్టత లేదని, బేసరత్తుగా రైతులం దరికీ అప్పులు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సీపీఐ (ఎం) కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చంద్రకాంత్, , రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య,రాజ్ కుమార్, దీప్లానాయక్, లక్ష్మయ్య, మాణిక్యంరాజు, భీమ్లా నాయక్, సురేష్ తదితరులు ఉన్నారు.

కానరాని పల్లె వెలుగు బస్సు

- ఇబ్బందులను ఎదుర్కొంటున్న 7 గ్రామాల ప్రజలు.
- బస్సు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో తెలియని వైనం
- పట్టించుకొని పాలకులు



నవ తెలంగాణ - వంగూరు

కల్వకుర్తి నుండి ఉమ్మాపూర్ డిండి వెళ్లే పల్లె వెలుగు బస్సు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంగూరు మండలంలోని తిప్పారెడ్డిపల్లి గాజరా నిజాంబాద్ ఉమ్మాపూర్ ఉప్పలపాడు మాచినోని పల్లి వెంకటాపూర్ గ్రామాల ప్రజలకు విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బంది అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం మండలంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు బస్సు వస్తేనే చదువుకోవడానికి పాఠశాలకు వెళ్లాలి, కానీ బస్సు రాని రోజు ఇన్ని గ్రామాల విద్యార్థులు బడి బందు చేసుకోవాలి లేకపోతే కాలినడక తప్పడం లేదు అని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఐదు, ఆరు గ్రామాల ప్రజలు అక్కడ డిండి ఇక్కడ కల్వకుర్తి వెళ్లాలి అంటే బస్సు వస్తే తప్ప ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడు తుందని మా గ్రామాలకు బస్సు రావడానికి అధి కారులు కానీ పాలకులు కానీ పట్టించు కోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు అన్నారు. టూ వీలర్ ఫోర్ వీలర్ ఉన్న ఎక్కడికైనా సజావుగా వెళ్లి వస్తున్నారు. ఏ వాహనాలు లేని మా కష్టాలు ఎవరికి తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు రాకపోతే మా విద్యార్థుల యొక్క చదువులు కొనసాగేది ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని బస్సు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

ఆక్రమనకు గురవుతున్న చెరువు

- కుంటలను కాపాడాలి : ప్రజా సంఘాల



నవతెలంగాణ- జడ్చర్ల

అక్రమనకు గురవుతున్న చెరువు, కుంటలను కాపాడాలని ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. జడ్చర్ల మున్సిపల్ పరిధిలో ఉన్న 6 చెరువు కుంటలను కాపాడాలని అంబేద్కర్ కళాభవన్ లో రౌండ్ టేబుల్ సమవేశంలో తెలుగు సత్తయ్య అధ్యక్షతన,నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు సీనియర్ సిటిజన్స్ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు , జల వనరుల సంరక్షణ గురించి విస్తృతంగా మాట్లాడడం జరిగింది నల్లకుంట, మురుగోనుకుంట, నల్లచెరువు ఊరకుంట బండమీదిపల్లి తూముకుంటలను కాపాడాలని జడ్చర్ల పట్టణమునకు రాబోయే కాలంలో నీటి ఎద్దడి తీవ్రతరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల బాదేపల్లి ప్రాంతాల్లో ఉన్న చెరువులు కుంటలు దాదాపు 90శాతం అక్రమనకు గురైనయాని సభ్యులు అభిప్రాయపడ్డారు. సికం ,బఫర్ జోన్ నాళాలు బొందల గడ్డలు 10శాతం లాండ్స్ ఇవన్నీ అధికారులు రాజకీయ నాయకుల తోడ్పటుతో నే దీని అంతటికి కారణమైందన్నారు.ఇలాంటి వాటిని అరికట్టాలంటే ప్రజాసంఘాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.ఎక్కడి కాలనీవాసులు ఎక్కడికి అక్కడ చైతన్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో ఊరు చెరువును అధి కారులు ప్రత్యక్షంగా పరిశీలించినట్లే ఇప్పుడు కూడా అధికారులు నల్లకుంట చెరువును ఇతర చెరువులను సందర్శించి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని అక్రమ కట్టడాలని ఆపివేయాలన్నారు.నల్లకుంట చెరువులో ఉన్నటువంటి అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలుగు సత్తయ్య, ఎన్ యాదగిరి, ఉమా శంకర్ కౌన్సిలర్ ,కోట్ల ప్రశాంత్ రెడ్డి కౌన్సిలర్, భాగీ కృష్ణయ్య, నడిమింటి శ్రీనివాసులు, బూరుగుపల్లి కృష్ణ యాదవ్, చాంద్ ఖాన్, వడ్లశేఖర్, ఆకుల వెంకటేష్, రమేష్ నాయక్ ,లోకేష్ నాయక్,భీమ్‌రాజ్ ,బురెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వెంకటయ్య, రాజేందర్, శ్రీనివాసులు, శేఖర్,లు పాల్గొన్నారు

నేడు రైతులు రైతు వేదిక వద్దకు రావాలి

- మండల వ్యవసాయ అధికారిని శిరీష



నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి

పెద్దకొత్తపల్లి క్లస్టర్ లోని రైతులు రాష్ట్ర ప్రభుత్వం చేసిన రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు. శుక్రవారం వారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గరకు కుటుంబ నిర్ధారణ కాని రైతులు, రేషన్ కార్డు లేని రైతులు, లిస్టులో లేని రైతులు మీ కుటుంబంతో సహా రావాలని, అదేవిధంగా రైతు పట్టా పాస్ పుస్తకం రుణకాత వివరాలు, ధ్రువీకరణ పత్రాలను తీసుకొని రావాలని మండల వ్యవసాయ అధికారిని శిరీష రైతులను కోరారు.

ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి

- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఎఫ్‌డబ్ల్యూఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆర్ కృష్ణ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఉపాధ్యాయ వృత్తిలో ఉండే ప్రతి ఉపాధ్యాయుడు టీఎస్ యుటిఎఫ్ (యుటిఎఫ్) లో చేరి వారి కుటుంబ లకు భరోసానివ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఎఫ్‌డబ్ల్యూఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆర్ కృష్ణ ఉపాధ్యాయులను కోరారు. గురువారం మండల పరిధిలోని పెద్దకారపాముల గ్రామంలోనీ పాఠశాలలో ఉపాధ్యాయు పనిచేస్తున్న స్వామి, లక్ష్మి , ముష్టి పల్లి గ్రామంలోనీ పాఠశాలలో పనిచేస్తున్న సుదర్శన్, గణేష్ అదేవిధంగా పెద్దకొత్తపల్లి పాఠశాలలో పనిచేస్తున్న తేజ అనే ఉపాధ్యాయులు టీఎస్ యూటిఎఫ్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్‌లో చేరినందుకు వారికి బాండు పేపర్లను అందజే సినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కుటుంబ సంక్షేమ నిధిని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం ఈ కుటుంబ సంక్షేమ నిధి లో 28 మంది సభ్యులుగా ఉన్నారని ఈ సంవత్సరం కొత్తగా ఐదు మంది సభ్యులు చేరారని ఆయన అన్నారు. ఉపాధ్యాయలకు అనుకోకుండా ఏమైనా జరిగినప్పుడు, మరణించినప్పుడు ఆ కుటుంబానికి ఆరు లక్షలు వర్తిస్తూ కుటుంబానికి ఆర్థిక చేయూతనిస్తుందని ఆయన అన్నారు.గతంలో రాష్ట్రవ్యాప్తంగా అకాల మరణం చెందిన 28 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు 6 లక్షల రూపాయలను కుటుంబ నీకు చేయూత క్రింద మొత్తం 1 కోటి68 లక్షలు అందజేయడం జరిగిందని ఎఫ్‌డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్ మల్లయ్య తెలిపారు.జిల్లా టీఎస్ యూటీఎఫ్ కార్యదర్శులు మహేష్ బాబు, నాగపురి చంద్రశేఖర్ సహకరించినందుకు వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గ సభ్యులు లక్ష్మీపతి, కర్ణాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శుక్రవారం ఆగస్టు 30, 2024 www.navatelangana.com

అసత్య ప్రచారాలను నమ్మొద్దు : ఎస్పీ గిరిధర్



నవతెలంగాణ-వనపర్తి రూరల్

సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఎస్పీ రావుల గిరిధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, పుకార్లు, ఇతరుల మనోభావా లు దెబ్బతినేలా పోస్టులు పెడుతున్నారని ప్రజలు వాటిపై స్పందించకుండా సంయమనంగా ఉండాలన్నారు. గ్రూపుల్లో వచ్చే మెసేజ్‌లు నిజమా, అబద్ధమా అని స్థానిక పోలీసుల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయల్ 100కు కానీ పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 6303923200కు ఫోన్ చేయాలన్నారు. సోషల్ మీడియాలో అసత్యప్రచారాలు చేసినా, మత ఘర్షణలు జరిగేలా పోస్టులు పెట్టినా, లాఅండ్ ఆర్డర్ సమస్యకు కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పీడీయాక్ట్ అమలు చేస్తామన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు.

డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లికి సన్మానం



నవతెలంగాణ- వీపనగండ్ల

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని గురువారం వీపనగండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతుల వెంకటరెడ్డి, వైఎస్. వెంకటయ్య, అల్వారు వెంకటేశ్వం రెడ్డి, క్యాతం కురుమయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు వంగల వెంకటరెడ్డి, కావలి మహేష్, కటిక రఘు, సుబ్రహ్మణచారి, బత్తుల గంగులు తదితరులు పాల్గొన్నారు.

రుణయాప్ ద్వారా డబ్బులు కొట్టేసిన
సైబర్ ముఠా అరెస్ట్



విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ముద్రలోన్, దనియాప్ ద్వారా డబ్బులు కాజేసిన సైబర్ నేరస్తుల ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరుల ఎదుట నిందితులను హాజరపరిచి వివరాలను వెల్లడించారు. కొత్తకోటకు చెందిన కమ్మరి రాజు జనవరిలో ముద్ర విశ్వకర్మ లోన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. జులైలో విశ్వకర్మ లోన్ శాంక్షన్ కావడానికి డబ్బులు పంపించాలంటూ రాజు ఫోన్‌కు మెసేజ్ రావడంతో రూ.12,250 పంపించాడు. తిరిగి రూ.9వేల టాక్స్ కట్టాలని మెసేజ్ రావడంతో అనుమానం వచ్చిన రాజు కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టి జంగామాయపల్లి గ్రామానికి చెందిన కురుమూర్తిని అదుపులోకి తీసుకొని విచారించగా ఇంకొందరితో కలిసి నేరం చేసినట్టు ఒప్పుకున్నాడు. దీంతో మిగతా వారిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులు వనపర్తిలో ఒక రూమ్ తీసుకొని లోన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించి నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లి లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్‌ద్వారా మాట్లాడేవారని, తిరిగి ఊర్లలోకి వచ్చేటప్పుడు ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి ఉంచేవారని తెలిపారు. నిందితుల నుంచి 26 మొబైల్ ఫోన్లు, 22 సిమ్ కార్డులు, ఐదు మోటార్ సైకిళ్లు, రూ.85,000 నగదు, 10 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ యాప్‌ల ద్వారా మోసపోయిన వారి నుంచి సైబర్ క్రైంకు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తంలో ఫిర్యాదులు రావడంతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్చార్జి అడిషనల్ డీజీపీ శ్రీకా గోయల్ ఆదేశాల మేరకు సైబర్ సెక్యూ రిటీ ఇంచార్జ్ డీఎస్పీ ఎన్.బి.రత్నం కొత్తకోట సీఐ ఎం. రాంబాబు, కొత్తకోట ఎస్సై మంజునాథ్‌రెడ్డి జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేపట్టి నేరస్తులను గుర్తించి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ ముఠా రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1000 నుంచి 2000 మందికిపైగా మోసగించాలనుకున్నారు కానీ వీరి సుమారు 250 మందిని మోసగించి వారి నుంచి రూ.2 లక్షలు కాజేసినట్లు ఎస్పీ తెలిపారు.

బాధితులకు మాజీ మంత్రి పరామర్శ



మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గురువారం పలువురు బాధితులను పరామర్శించారు. వనపర్తి పట్టణంలోని 23 వార్డుకు చెందిన మురళీధర్ రెడ్డి సతీమణి లలితమ్మ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందు తుండగా ఆమెను పరామర్శించారు. పాతకోటలో ఇటీవల మృతి చెందిన జయ చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను, పామిరెడ్డిపల్లిలో బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోయ చందు, బోయ అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చార. ఆయన వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, స్టార్ రహీం ,ప్రేమనాథ్‌రెడ్డి, చిట్యాల రాము, నందిమల్ల సుబ్బు, రామస్వామి, తోట శ్రీను, పామురెడ్డిపల్లి నాయకులు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



బాధితుడి తండ్రికి చెక్కు అందజేస్తున్న చిన్నారెడ్డి

నవతెలంగాణ- పెద్దమందడి

పెద్దమందడి మండలం చిలకటోనిపల్లి గ్రామానికి చెందిన సాయి వర్ధన్‌రెడ్డికి వైద్య ఖర్చుల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాజ శ్రీనివాసులు చొరవతో మంజూరైన రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సాయివర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులు చిన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు, బాజ శ్రీనివాసులు, పెద్ద వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ- మదనాపురం

ఇండ్ల మధ్య మురుగు నీరు, వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి పరిమళ అన్నారు. గురువారం ఆమె మదనాపురం మండలంలోని నర్సింగపురం గ్రామంలో డెంగ్యూ వ్యాధి గ్రస్తుల ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మురుగు కాలువలు, రోడ్లులేనందున ఇండ్ల మధ్య మురుగు నీరు, చెత్త, వ్యర్థాలు పెరుకు పోయి డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటివి ప్రబలుతున్నాయన్నారు. జీపీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. .అదేవిదంగా మండలంలోని రామన్‌పాడ్ గ్రామంలో జ్వరాలతో బాదపడుతున్న వారి కుటుంబాలకు డాక్టర్ భవానిరెడ్డి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. కొంత మందితో రక్త నమూనాలను సేకరించి పలు అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాణీ, ఏఎన్ఎంలు నర్మద, వనజ, ఆశా కార్యకర్తలు, ఏఎల్ఓ టీం సభ్యులు గంధం రాజు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఈఓ, ఎంఈఓ ప్రమోషన్లు ఇవ్వాలి

నవతెలంగాణ -పెబ్బేరు

ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను క్లియర్ చేసి డిప్యూటీ ఈవో, ఎంఈఓ, జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్ ప్రమోషన్లు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు అమరేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాలోని ప్రభుత్వ పాఠశాలల్లో తపస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుదర్శన్, శశివర్ధన్, మల్లేష్, మండల నాయకులు ప్రభాకర్, సతీష్‌కుమార్, సురేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరైతుకు రుణమాఫీ చేయాలి

- తాసీల్దార్ కార్యాలయాల ఎదుట సీపీఐ(ఎం) నాయకుల ధర్నా
- వెంటనే కొత్త రుణాలు, రైతుభరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్
- అధికారులకు వినతి పత్రాల అందజేత

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం వనపర్తి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో సీపీఎం నాయకులు రైతులతో కలిసి తాసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.



వనపర్తి తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు



కొత్తకోటలో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో రూ.2 లక్షల వరకు రైతులు తీసుకన్న అప్పులను మాఫీ చేస్తామని పేర్కొందన్నారు. అందులో భాగంగా ఆగస్టు 15 వరకు రైతులందరికీ రూ.2 లక్షల రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్‌గా ప్రకటించారన్నారు. కానీ 45 శాతం రైతులకు మాత్రమే రుణాలు మాఫీ అయ్యాయన్నారు. మిగితా రైతులు తమ అప్పులు మాఫీ అవుతాయోలేదోనని ఆందోళనతో బ్యాంకులు, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ కాళ్లు అరిగిపోయేలా తిరుగుతున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. బ్యాంకర్లు, వ్యవసాయాధికారులు సమన్వయంతో రైతులకు స్పష్టతనివ్వాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా బేషరత్తుగా రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని, అడిగిన ప్రతి రైతుకు కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాసీల్దార్ విజయసింహాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేకల ఆంజనేయులు, ఏ.లక్ష్మి, పట్టణ నాయకులు పరమేశ్వరాచారి, ఉమా, కవిత, నందిమల్ల రాములు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో...

వనపర్తి : కొత్తకోట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మండ్ల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం ఇప్పట్టి వరకు మూడు విడుతల్లో రుణ మాఫీ చేసినా 45 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందన్నారు. జీవో 567ను సవరించాలని, ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, వెంకట్‌రాములు, కమిటీ నాయకులు కే.వెంకటయ్య, చెన్నయ్య, నర్సింహ, పెద్దగొల్ల కురుమన్న, వెంకటేశ్, కుర్మన్న, తోక కృష్ణయ్య కానయాపల్లి వెంకటేశ్, బాలయ్య, శివ, నాగన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో...

వీపనగండ్ల: సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల పైగా రుణం ఉన్న రైతులు బ్యాంకులో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వం నిబంధన విధించడం విడ్డూరంగా ఉందన్నారు. రేషన్‌కార్డు లేదని, పాస్ బుక్కులో, బ్యాంక్ ఖాతాలో పేరు తప్పుగా ఉందనే సాకుతో రైతులకు పంట రుణాలు మాఫీ చేయకుండా కాలయాపన చేయడం తగదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పాస్ బుక్కు లేకుండా పహాని, నఖల్ మీద రుణాలు తీసుకున్నారని అలాంటి రైతులకు మాఫీ చేయాలని లేకుంటే రైతులను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసీల్దార్ వరలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణయ్య, ఎండీ.మహబూబ్ పాషా, మండల నాయకులు బాలగౌడ్, వి.కృష్ణయ్య, సీహెచ్ వెంకటయ్య, రవిప్రసాద్, ఖాజాహుస్సేన్, వెంకటేశ్వర్ల గౌడ్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో...

మదనాపురం : సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేని ఫెస్టోలో రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆంక్షలు విధించి కొందరికే మాఫీ చేయడంతో మిగితా వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా మిగితా రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు, నాయకులు బొబ్బిలి నిక్సన్, కోటకొండ చెన్నయ్య తది తరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూర్: పట్టణంలోని ఎస్బీఐ వద్ద సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఎస్.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15 వరకు రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పినా 50 శాతం మంది రైతులకు కూడా కాలేదన్నారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి, మంత్రుల ప్రకటనలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. అధికారం లోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి రైతుకు 2. లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక కుటుంబం ఆధారంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఆ మాట కూడా సీఎంరేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోలేదన్నారు. బ్యాంకర్లు కూడా రైతుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఏడు వరకు బ్యాంకుల ముందు లైన్‌లో నిలబడాల్సి వస్తోందన్నారు. వర్షాకాలం పంటలకు కూడా బ్యాంకర్లు రుణాలు ఇవ్వలేదని, దీనితో ఖరీఫ్ పంట పెట్టుబడికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు రోజుకో మాట మాట్లాడి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రూ.2లక్షల రుణమాఫీకి కట్టుబడి వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని లేకుంటే రైతులతో కలిసి పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, రాములు, విశ్వనాథం, మన్నెం, వెంకట న్నకిష్టన్న, నారాయణ, అశోక్, శీను, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడిలో..

పెద్దమందడి: మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.ఆంజనేయులు, జిల్లా నాయకులు పరమేశ్వరచారి ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రైతులు బాంకుల్లోతీసుకున్న అప్పులన్నీ మాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చాక షరుతులు విదిస్తుందన్నారు. ఇప్పటికే రుణమాఫీ అయిన రైతంగానికి ఎకరాకు రూ.50 వేల క్రాప్ లోన్లు, రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేల చొప్పున రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసీల్దార్‌కు వినతి పత్రమిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉద్యనాయక్, లక్ష్మణ్‌నాయక్, మన్నెమ్మ, రూప్‌సింగ్, వెంకటమ్మ,జానకి,ఈశ్వర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పాన్‌గల్‌లో..

పాన్‌గల్: మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బాల్యనాయక్ మాట్లాడుతూ ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూటికి 70 శాతం రైతు లకు రుణమాఫీ కాలేదని, రైతు భరోసాపై కూడా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోలేదన్నారు. వారం రోజుల్లో రైతులందరికీ రుణమాఫీ చేయాలని లేకుంటే ు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు జములయ్య, భగత్, వెంకటయ్య, భాస్కర్, ఎండీ.ఖాజా, బాబు నాయక్, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ధర్నా చేస్తున్న నాయకులు



పాన్‌గల్‌లో వినతి పత్రం ఇస్తున్న నాయకులు



పెద్దమందడిలో...



వీపనగండ్లలో వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

హాకీ మాంత్రికుడుని స్ఫూర్తిగా తీసుకోవాలి: కలెక్టర్ సురభి



నవతెలంగాణ- వనపర్తి

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి క్రీడాకారులకు సూచించారు. గురువారం జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలోని హాకీ స్టేడియంలో నిర్వహించిన ఉద్యోగుల స్నేహపూర్వక క్రీడలను కలెక్టర్ ప్రా రంభించారు. ముందుగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్‌ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకొని పట్టుదల, మొక్కవోని ఆత్మవిశ్వాసం అలవర్చు కోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి సుధీర్‌రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధిక ఫీజు వసూలు చేయొద్దు

డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి లక్షణాలతో ఆస్పత్రికి వచ్చే రోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయొద్దని కలెక్టర్ ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో గురువారం ఆయన వనపర్తి పట్టణంలోని సుధానర్సింగ్ హెూమ్, సృష్టి హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డెంగ్యూ, మలేరియా వ్యాధులతో చికిత్స పొందుతున్న వారిని కలిసి మాట్లాడారు. సీజనల్ వ్యాధి అనుమానిత రోగుల నుండి రక్త నమూనా సేకరించి ఎలిజా పరీక్షలకు తప్పనిసరిగా పంపించాలని డాక్టర్లను ఆదేశించారు. ఏ చికిత్సకు ఎంత చార్జి తీసుకుంటారో సూచిక బోర్డు పెట్టాలని సూచించారు. గర్భిణీలు ప్రసవానికి వస్తె సిజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాలు జరిగేవిధంగ చూడాలన్నారు. సెల్లార్‌ను కేవలం వాహనాల పార్కింగ్ కు మాత్రమే ఉపయోగించాలని ఇతర అవసరాలకు ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సృష్టి హాస్పిటల్ లోని సెల్లార్‌లో ఎక్సేరే గది ఉండటం, ఆక్సిజన్ సిలిండర్లు, ఇతరసామాన్లు ఉండటం గమనించిన కలెక్టర్ మున్సిపల్ ఇంజ నీరును పిలిపించి చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం జంగిడిపురం ఎస్సీ ప్రిమెట్రిక్ బాయ్స్ హాస్టల్ ను సందర్శించిన కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. డైనింగ్ హాల్, ఇతర మౌలిక సదుపాయాల కొరకు ప్రతి పాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఎస్సి కార్పొరేషన్ ఈడి నుషితను ఆదేశించారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లపై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వాం, డీపీఓ రమణ మూర్తి, జెడ్పి సీఈఓ యాదయ్య, డీఆర్డీవో పీడీ పి. ఉమాదేవి, డీఎల్‌పీఓ రఘునాథ్, డిప్యూటీ సీఈఓ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతకు విఘాతం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతకు విఘాతం కల్గిస్తుందని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి అన్నారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో విలే కరులతో మాట్లాడుతూ ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగం దళితులకు ఇచ్చిన హక్కులకు విరుద్ధంగా ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ వీలు కాదని ఇది కేవలం రాజకీయంగా జరుగుతున్న కుట్రలో భాగ్యమేనన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. పెరిగిన దళిత జనాభా ప్రకారం ఇప్పు డు ఉన్నటువంటి 10 శాతం రిజర్వేషన్లు 20 కి పెంచి దళితుల హక్కులను కాపాడుతూ దళితుల యొక్క అభివృద్ధికి కృషి చేయాలని సీనియర్ సలహాదారుడు కర్నే త్యాగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి బాలస్వామి, బాపనపల్లి వెంకటేష్, బూర్గుల నాగరాజు, మాదారి రఘురాం, మల్లిపెద్ది వెంకటేష్, భిక్కి కృష్ణయ్య, మధ్యల మధుసూదన్, చింతల రాఘవేందర్, మాదారి సురేష్, కోడె కుమార్ ,కోడె శివ చరణ్, కోడె ఓం ప్రకాష్ , కోడె సుభాష్ , మూలే చందు, సంఘమల అక్షయుడు తదితరులు పాల్గొన్నారు



సెప్టెంబర్ 2న కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు, డీపీహెచ్ బాయ్స్, గర్ల్స్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సెప్టెంబర్ 2న ధర్నా నిర్వహిస్తున్నామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల మీద చిన్నచూపు చూస్తుందన్నారు. విద్యార్థులు అందరూ ఆరు నెలల నుండి ప్యాకెట్ మనీ ఇవ్వడం లేదన్నారు. ట్యూషన్ ఒక లెక్చరేరు నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎంఎస్ బాయ్స్ విద్యార్థులు ప్రైవేట్ బిల్డింగ్‌లో ఉంటూ భోజనం తప్ప విద్యార్థులకు చదువుకోడానికి బుక్స్ మెటీరియల్ గ్రంథాలయం లేవని వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. మహిళా విద్యార్థులకు హాస్టల్ చుట్టూ పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి మహిళలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మహిళ హాస్టల్‌లో మంచినీటి ఆర్వో మిషన్ రిపేర్ చేయడానికి డబ్బులు లేక మూలకు వద్దాయన్నారు. వాటిని వెంటనే రిపేరు చేయాలన్నారు. మహిళా విద్యార్థులకు బాత్‌రూమ్స్‌కు డోర్లు నామమాత్రంగా ఉన్నాయని, కొత్త వాటిని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు, విద్యార్థులు సాయి, లక్ష్మణ్, ఆంజనేయులు, సతీష్, శివ, హనుమంతు, శివశంకర్, లోకేష్, ఉదయ్ కుమార్, మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

- సిగ్మా మేనేజింగ్ డైరెక్టర్ సి.దామోదర్ రెడ్డి
- నిరుపేద మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు తాము అందిస్తున్న విద్యా సహకారాన్ని సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ఫలితాలు పొందాలని సిగ్మా అడ్వాన్సు సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ చీమర్ల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8, 9, 10వ తరగతి మెరిట్ విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ సౌజన్యంతో సిగ్మా అడ్వాన్స్ సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ చీమర్ల దామోదర్ రెడ్డి 2 నెలలకు సంబంధించి రూ.36వేల నగదు పురస్కారాలను నిరుపేద మెరిట్ విద్యార్థులకు అందజేశారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు ఈ నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ మెరిట్ పారితోషకాన్ని గత 8ఏళ్లుగా అందిస్తున్నామని దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు తమ తోడ్పాటును అందించాలని కోరారు. కార్యక్రమంలో సీఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మనోహర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి'



నవతెలంగాణ-పెంట్లవెల్లి

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని మాజీ జిల్లా విద్యాధికారి విజయకుమార్ అన్నారు. మండల పరిధిలోని మల్లేశ్వరంలోని ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న విజయేంద్ర సింగ్ ఉపాధ్యాయ పదవి కాలం ముగియడంతో గురువారం పదవి విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం సీవీ.రావు, రాజేష్, ఆంజనేయులు, ఉపాధ్యాయ సంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాష దినోత్సవం



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో కవి, తెలుగు భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం నిర్వహించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జానకి మాట్లడుతూ గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. అంతకుముందు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీలత, స్వప్న, శైనాజ్, కవిత, సునంద, సోని, ఫార్బీన్, పుష్పలత, రషీద, యశ్మీన్, అరుణ, సిబ్బంది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల సంబరాలు



నవతెలంగాణ-ఊరుకొండ

మండల కేంద్రంతో పాటు జకినాలపల్లి తదితర గ్రామాల్లో బోనాల సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండల కేంద్రంలో పోచమ్మ బోనాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. డబ్బులు, బ్యాండ్ మేరాలతో మహిళలు బోనాలను తలపై ఉంచుకొని ఊరేగింపుగా గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీగా ఆయా దేవాలయాల వద్దకు చేరుకొని తమ మొక్కులు, కోడిపుంజులు, బోనాలు అర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

'మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి'

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఎండీ.యూసఫ్ గురువారం ఒక ప్రకటనలో కొల్లాపూర్ నగర పంచాయతీ కమిషనర్‌కి తెలిపారు. కొల్లాపూర్ నగర పంచాయతీ పరిధిలో ఒకటి నుంచి 20వ వార్డు వరకు ప్రతి వార్డులో మురికి కాలువలు శుభ్రం చేయించాలని, అదేవిధంగా కాలువల వెంట చెత్తను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేయించాలని కాలువలు మురుగు నీటితో అధ్వానంగా మారాయని తెలిపారు. వెంటనే ఈ సమస్యలను కొల్లాపూర్ నగర పంచాయతీ కమిషనర్ తెలుసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిమ్మాజిపేట



ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో రాణించి పుట్టిన ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడల్లో ప్రోత్సహించేందుకు అనేక ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ఆదుకునేందుకు వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్విరామంగా పనిచేస్తుందన్నారు. విద్య ఆర్థిక ప్రయోజకులుగా మారుస్తే క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు శారీరక దృఢత్వాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టి, ఉపాధ్యాయ బృందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకుసిద్ధం కావాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

నవతెలంగాణ-కందనూలు

గ్రామ పంచాయతీ ఎన్నికల కొరకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బందిని సంసిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సి.పార్థసారథి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలన్నారు. శాసనసభ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకుని ఉంటాయన్నారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషనర్ వారిఆదేశాలను తప్పనిసరిగా అమలు చేస్తామని ఎన్నికల కమిషనర్‌కు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, 21న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. తుది ఓటరు జాబితాను వెలువరించడానికి ముందే క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా ప్రతీ దశలోనూ జాగ్రత్తలు తీసుకొని, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జాగ్రత్తలు



సూచించారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్‌లను నెలకొల్పి, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని సూచించారు. అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, అచ్చంపేట ఆర్డీఓ మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్

నూతన ఓటర్ జాబితా తయారుకి రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని కలెక్టర్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నూతన ఓటర్ జాబితా తయారు (ఎస్ఎస్ఆర్) 2025 పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమీషన్ ఓటరు నమోదు, సవరణ పత్రాలకు సంబంధించి పలు కీలక మార్పులు చేసిందన్నారు. ఓటర్ జాబితా నమోదు అనేది నియంత్ర ప్రక్రియ అని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ ప్రతినిధి డేవిడ్, బీజేపీ ప్రతినిధిగా శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ ప్రతినిధిగా బాలకృష్ణ, వైఎస్ఆర్ సీపీ జిల్లా ఇంచార్జ్ ఎండీ.హుస్సేన్, బీఎస్పీ పార్టీ ప్రతినిధిగా కే.రామకృష్ణ, బీఆర్ఎస్ ప్రతినిధులుగా వెంకటయ్య, లక్ష్మయ్య, రవి, ఎలక్షన్ డీటీ రఘు పాల్గొన్నారు.



గురుకులాల్లో మౌలిక వసతులకు ప్రత్యేక చొరవ చూపాలి : కలెక్టర్

గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనపై ఎస్సీ గురుకుల పాఠశాలల అద్దె భవనాల యజమానులు, సంక్షేమ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి జిల్లాస్థాయి అధికారిని ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుంటారన్నారు. జిల్లా అధికారులందరూ నెలలో ఒకరోజు రాత్రి బస చేస్తారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు బోధన ప్రమాణాలు కూడా పెంపొందించాలన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంతో పాటు ఆహారం చదువుపై అధికారులు, ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధలు తీసుకోవాలని ఆదేశించారు. గురుకులాల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. వంటశాలలో పరిశుభ్రంతో పాటు తాజా కూరగాయలు సరుకులను వినియోగించాలని సూచించారు. ప్రిన్సిపల్ విధిగా వంట సిబ్బందికి సూచనలు సలహాలు అందజేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనమందేలా కృషి చేయాలన్నారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, ఎస్సీ గురుకులాల డీసీఓ, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామ్‌లాల్, డీఈఓ గోవిందరాజులు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ అద్దె భవనాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు



నవతెలంగాణ-కందనూలు

అర్హులైన రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎస్‌బీఐ బ్యాంకు ముందు గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అయినా కూడా ఇంకా రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 55శాతం మంది రైతుల కు రుణమాఫీ అందలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల వ్యవసాయ రుణాలు రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రకటించి బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు కేటాయించి కేవలం రూ.17,933 కోట్లు మాఫీ చేశారన్నారు. ఇంకా రూ.13 వేల కోట్లు రైతాంగానికి మాఫీ చేయాల్సి ఉందన్నారు. రెండు లక్షల పైన అప్పు ఉన్న రైతులకు నేటికీ మాఫీ చేయలేదని, అంతకన్నా తక్కువ ఉన్న రైతాంగాన్ని కూడా అనేక రకాలుగా సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదన్నారు. రైతాంగానికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని, తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రుణమాఫీ అయ్యేంతవరకు దశలవారీగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, కే.గీత, మాజీ ఎంపీటీసీ యాదయ్య, మండల కార్యదర్శి అశోక్, తాడూరు మండల కార్యదర్శి కాశన్న, నాయకులు సుభాష్, బాలరాజ్, సురేష్, విజయ గౌడ్, రామకృష్ణ, లింగం, రాహుల్, క్రాంతి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

బల్మూరు : ఎలాంటి షరతులు లేకుండా రేషన్ కార్డుతో సంబంధాలు లేకుండా అర్హులైన రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ బ్యాంకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ పరశుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్, మండల నాయకులు ఎండీ.లాల్ మహ్మద్, భాస్కర్ ఆంజనేయులు, మాసయ్య రాజు, నాగయ్య, ఆసిఫ్, ఆనంద్, లక్ష్మయ్య, బాలస్వామి, కేవీపీఎస్ నాయకులు శివ, రాధాకృష్ణ ఉన్నారు.

తెలకపల్లి : రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రం







లోని బ్యాంక్ బరోడా ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ధర్నాలో పార్టీ సీనియర్ నాయకులు విజయ గౌడు, గోపాస్ లక్ష్మణ్, నందిపేట భాస్కర్, కొంగరి కాశన్న, హమాలీ కార్మిక సంఘం నాయకులు లక్ష్మయ్య, యాదయ్య, కృష్ణయ్య అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన అవినీతి పత్రాన్ని తహసిల్దార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు, ఏపీ మల్లయ్య, పరుశరాములు, భీమయ్య, బాలయ్య, కిషోర్, తిరుపతయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలంటూ గురువారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ, మండల నాయకులు ఎండీ.సలీం, ఎస్.అశోక్, జల్లాపురం సురేందర్, బత్తిని రాజు, కార్తీక్, చంద్రు నాయక్, బొజ్జ నాయక్, ధర్మ నాయక్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్చార్జ్ ఎంఆర్ఓ శివన్న గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్, మండల నాయకులు ఎస్.హనుమంతు, రాజు, సురేష్, గోవిందు, లక్ష్మయ్య మల్లయ్య, రామచందర్, చిట్టెమ్మ, నాగలక్ష్మి, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.







మెరిట్ బాలికలకు నగదు పురస్కారం

నవతెలంగాణ-కల్వకుర్తి

మండలంలోని గుండూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గత ఏడాది పదో తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు బాలికలకు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి నగదు పురస్కారం అందజేశారు. పాఠశాల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 9.2 జీపీఏ సాధించిన నందినీకి 20 వేల నగదు అందించారు. అదేవిధంగా 8.2 జీపీఏ సాధించిన పూజ, అక్షితలకు పదివేల నగదు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి మొదటి స్థానం సాధించేందుకు పోటీపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, పాఠశాల చైర్మన్ వసంతం, పాఠశాల అధ్యాపకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని అమ్మపల్లి గ్రామంలో గురువారం వైద్యాధికారి కల్పన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 223 గృహాలను సందర్శించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ముగ్గురికి మాత్రమే ఫీవర్ కేసులు ఉన్నట్లు నిర్ధారించారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ బాలరాజ్, పీహెచ్ఎన్ రాణి, ఏఎన్ఎంలు జ్యోతి, మంజుల, స్వప్న, ఆశా కార్యకర్తలున్నారు.

బీసీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి

నవతెలంగాణ-కందనూలు



జిల్లా కేంద్రంలో గురువారం బీసీ బాలుర జూనియర్ కళాశాలను బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి సందర్శించారు. సందర్శనలో భాగంగా విద్యార్థులు నిద్రించే రూములు, క్లాస్ రూమ్‌లు, వంటశాలను, ప్లే గ్రౌండ్‌ను సందర్శించారు. విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేశారు. సిబ్బందిని విద్యార్థులను ప్రభు త్వ మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. విద్యార్థులు నిద్రించే గదిలో రూమ్‌కి 50 నుండి 60 మంది పడుకుంటున్నారని తెలి పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, చందు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం





నవతెలంగాణ-కందనూలు

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ మైదానంలో క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి తెప్ప శ్రీను పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ మాస్టర్ ఎ.రవికుమార్, రానా మల్లేష్, వెంకటస్వామి, అశోక్, శేఖర్ ఉన్నారు.

కల్వకుర్తి : జాతీయ క్రీడా దినోత్సవం పట్టణంలో ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్, కార్యదర్శి విజయభాస్కర్, సభ్యులు సదానందంగౌడ్, మోహన్ కుమార్ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు పడకంటి వెంకటేష్, ప్రభుత్వ జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి, మాజీ ప్రిన్సిపల్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంది వడ్డేమాన్‌లో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు క్రీడల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు సంజీవ గౌడ్, క్లాస్‌మెంట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసా రాఘవేందర్, ఉపాధ్యాయులు హనుమంత్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీపతి, పరమేశ్వరయ్య, చంద్రమోహన్ రెడ్డి ఉన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని తూడుకుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2కే రన్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రఘు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాధమ్మ, విమలాదేవి, సఫియా సుల్తానా, రాధా, పద్మమ్మ, అంజయ్య, మురళీధర్, కృష్ణ మోహన్, ప్రకాష్ బాబు, కరుణాకర్ రెడ్డి, ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ సామ రమేష్ పాల్గొన్నారు.



నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ సిబ్బంది దాడులు..

- 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- 480 కేజీల నల్ల బెల్లం, 20 బస్తాల పట్టిక స్వాధీనం
- పలువురుపై కేసు నమోదు

నవతెలంగాణ-కల్వకుర్తి



వెల్దండ, కల్వకుర్తి మండలాలలో ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక దాడులు చేసి 600 లీటర్ల బెల్లం పానకం విధ్వంసం చేయగా, 480 కేజీల నల్లబెల్లం, 20 బస్తాల పట్టిక స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. డీటీఎఫ్ సీఐ రాజలక్ష్మి, స్థానిక సిబ్బందితో కలిసి వెల్దండ మండలంలోని దుబ్బ తండ, నగరగడ్డ తండా, పోచమ్మ గడ్డ తండా, కల్వకుర్తి మండలంలోని ఎల్లికల్ తండాలో దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నడుస్తారాతో పాటు ముడిసరుకు కలిగియున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. నాటుసారతోపాటు పట్టిక, నల్లబెల్లం స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు వివరించారు. ఎవరైనా గ్రామాలలో నాటుసారా అమ్మిన, కాచిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది రఘు, మాధవి, పరుశురాం, నార్య, తిరుపతి రెడ్డి, మహేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.



ఎల్‌ఓసీ అందజేత



నవ తెలంగాణ - నారాయణపేట

పట్టణంలోని హాజీఖాన్ పేట కుర్వగేరి కి చెందిన కుర్వ లింగప్పకు మంజూరైన ఎల్‌ఓసీని స్థానిక ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి సీవీఆర్ భవన్‌లో గురువారం అందజేశారు. బాధితుడు గత కొన్ని నెలల క్రితం రోడ్డుప్రమాదానికి గురై కాలు విరిగిపోవడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందగా.. ఆసుపత్రి డాక్టర్ ఆపరేషన్ చేయాలని సూచించడంతో ఆర్థిక పరిస్థితి బాగాలేక పోవడంతో బాధితుడు ప్రభుత్వం నుంచి తనను ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరగా ఆపరేషన్ కు అయ్యే ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.75 వేల ఎల్ ఓ సీ లెటర్‌ను ఎమ్మెల్యే ఇప్పించారు. అందుకు సంబంధించిన ఆర్డర్ కాపీని ఎమ్మెల్యే బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ కౌన్సిలర్ ఎండీ. సలీం, సీనియర్ నాయకులు బండి వేణుగోపాల్, జీ.సుధాకర్, సతీష్ గౌడ్ న్యాయవాది, కౌన్సిలర్ మహేష్, మాజీ కౌన్సిలర్లు వినోద్, మారుతీ, రమేష్, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.



అంకితభావంతో పనిచేయాలి

- నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - కోస్గి

పోలీస్‌శాఖ విధులు ఎంతో బాధ్యతయుతమైనవని అంకితభావంతో పనిచేసి ప్రజలకు భరోసా కల్పించాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం కోస్గి సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చాలా కాలంగా పాత కేసులలో పెండింగ్లో ఉన్న వాహనాలను వేలం వేయాలని, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్లోని రికార్డ్స్‌ని తనిఖీ చేసి పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను తెలుసుకున్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత, ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పోలీస్ స్టేషన్ వచ్చే బాధితుల ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేల చూడాలన్నారు. బ్లూకోట్స్ సిబ్బందితో మాట్లాడి డయల్ 100 కాల్స్ వాస్తే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి త్వరగా చేరుకోవాలని, సత్వరం న్యాయం అందించాలని సూచించారు. మండలంలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ నేరాల నియంత్రణకు నిరంతరం కృషి చేయాలని, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలనకు నిఘా ఏర్పాటు చేయాలని,ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. రహదారి వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని ఆదేశించారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని, సైబర్ నేరాలపై, 1930 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు భద్రతా, భరోసా కల్పించే విధంగా పోలీస్ వ్యవస్థ ఉండాలని ప్రజలు ఎటువంటి సమాచారమైనా డయల్ - 100 ద్వారా తెలుపవచ్చు. అనంతరం పోలీస్ సిబ్బందితో స్వయంగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. రానున్న పండుగలను దృష్టిలో ఉంచుకుని విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ నిరంతరం గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకమవుతూ సత్సంబంధాలు కలిగి ఉండాలని, ప్రజా సమస్యలు తెలుసుకోని పై అధికారులకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ దస్రు నాయక్, ఎస్ఐ బాల వెంకటరమణ, ఏఎస్ఐలు లు బాలయ్య, ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ (పీఎస్ఓ) లకు అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ వారితో మాట్లాడుతూ విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పీఎస్ఓలు ప్రజా ప్రతినిధుల రక్షణార్థం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తన పరిసరాలపై అవగాహన కలిగి ఉండి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల పై నిఘా ఉంచాలని సూచించారు. విధి నిర్వహణలో నీట్ టర్ అవుట్ కలిగి ఉండాలని మర్యాదగా, సౌమ్యంగా ఉండాలని సూచించారు. ఆయుధాలు ఉపయోగించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, వాటిపై పట్టు కలిగి ఉండాలని సూచించారు. విధుల్లో ఉన్నప్పుడు వీఐపీనీ వదిలి ఉండరాదు అని సెల్ ఫోన్ మాట్లాడుతూ ఉండ రాదని సూచించారు. పీఎస్ఓలకు నెలకు ఒకసారి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించాలని, అధునాతన ఆయుధాలపై నిరంతరం శిక్షణ ఇవ్వాలని ఫిజికల్ ఫిట్నెస్ ట్రైనింగ్ ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్ఐ నరసింహ,ఆర్ఎస్ఐ శివశంకర్, పీఎస్ఓ లు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

- ఇన్‌చార్జీ డాక్టర్ భవానీ



నవ తెలంగాణ - ఊట్కూర్

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఇన్‌చార్జీ డాక్టర్ భవానీ ప్రజలకు సూచించారు.ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించడం వల్ల దోమలను నివారించవచ్చని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి థిస్ జిల్లా మలేరియా ఇన్చార్జ్ అధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయిరాం ఆదేశాల మేరకు.. మండలంలోని మల్లేపల్లి గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటిలో చుట్టుపక్కల 52 ఇండ్లలో పైరెత్రం స్ప్రే ఏ ఎల్ ఓ హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రతి వారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పగడ్బందీగా చేయటం వల్ల ఈ దోమ కాటు నుంచి నివారణ చేయ వచ్చని అన్నారు. అపరిశుభ్రత పరిసరాలే వ్యాధులు ప్రభలడానికి మార్గాలని ఈ సందర్భంగా ఆరోగ్య విద్య పై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో పైరెత్వం స్ప్రే చేయించడానికి జిల్లాలోని రాపిడ్ రెస్పాన్స్ టీం పర్యవేక్షకుడు శంకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్, పర్యవేక్షకులు నర్సింలు , ఆరోగ్య కార్యకర్త మహేశ్వరి , ఆశా కార్యకర్త సు స్మిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

నవతెలంగాణ - నారాయణపేట

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశానుసారం జాతీయ క్రీడా దినోత్సవ సంబురాలు నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఆటలు, గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, నరసింహ ఫిజికల్ డైరెక్టర్ మాట్లాడుతూ ఒక సుప్రసిద్ధ భారతీయ హాకీ ఆటగాడు హాకీ క్రీడలో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకడు గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచేవారని అన్నారు. భారతదేశానికి హాకీలో స్వర్ణయుగంగా పరిగణిం చదగిన 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టాడని తెలిపారు. ధ్యాన్ చంద్ ఖేల్ రత్న పురస్కారం, భారత దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. భారత మాజీ ప్రధాని కీ.శే. రాజీవ్ గాంధీ జ్ఞాప కార్థం 1991-92 లో ఈ పురస్కారం ప్రారంభింపబడిందని తెలిపారు. ఒక ప్రశంసాపత్రం, ఒక పతకం, నగదు ఈ పురస్కారం లోని భాగాలు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము విజయ, మధుసూదన్ రావు, హెచ్. భాను ప్రకాష్, ప్రతాప్, నిర్మల, నరసింహ, శిరీష, మంగళ, శ్రీదేవి, వెంకటేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

హాకీ మాంత్రికుడి జన్మదిన సందర్భంగా రెండు రోజులుగా క్రీడలు నిర్వ హించి జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఊట్కూర్ మండల కేంద్రంలో కాగడ గ్రామ విధుల్లో ర్యాలీ నిర్వహించారు అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ఉపాధ్యాయులు మురళీధర్ , సురేష్ , పీడీ సాయినాథ్ , గర్ల్స్ హై స్కూల్ పీడీ పారిజాత గ్రామ పెద్దలు లైన్స్ మెంబర్స్ వై జనార్ధన్‌రెడ్డి , ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి నరసింహా రాజ్ గౌడ్ రిటైర్డ్ పీడీ రమేష్ బాబు సీనియర్ క్రీడాకారుడు జగదీష్ గౌడ్ ఉపా ధ్యాయ బృందం అశోక్ బాబు రాములు సార్ మహేశ్ వెంకటేష్ గణప మాజీ ఎంపిటిసి దోబ్బలి హనుమంతు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ క్రీడాకారుడికి సన్మానం

జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని మండలంలోని చిన్న పొర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్ అండ్ డ్రైవ్ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న సీనియర్ క్రీడాకారుడు లక్ష్మణ్‌ని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నరేందర్ , ఉపాధ్యాయుల బృం దం శేషప్ప, రాజు , రాజశేఖర్ , తిరుపతి నాయక్ , ఆనంద్ , విద్యా వాలంటీర్లు చంద్ర ప్రకాష్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..

నవతెలంగాణ - ధన్వాడ

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో నెట్బాల్ అకాడమీ క్రీడాకారులకు పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలలో నెట్ బాల్ అకాడమీకి చెందిన ఆరు నెట్ బాల్ జట్లకు లీగ పద్ధతిలో పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గురుకులం ఉపాధ్యాయులకు ఫన్ గేమ్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంలో రమేష్ శెట్టి మాట్లాడుతూ స్పోర్ట్స్ ఫర్ ఫిట్ అని, జీవితంలో సంపూర్ణం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఒక క్రీడాంశాన్ని ఎన్నుకొని అందులో రాణిం చాల్సిన అవసరం ఉందని అన్నారు. క్రీడా పోటీలలో చురుకుగా పాల్గొన్న వారు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా జీవితంలో కష్టనష్టాలను సునాయాసంగా ఎదు ర్కొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జీహెచ్ఎం ఉట్కూర్ నెట్ బాల సంఘం అధ్య క్షులు సెట్టి రమేష్, నెట్బాల్ అకాడమీ చైర్మన్ ప్రిన్సిపాల్ ఎం రా జారాం. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్. జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ స సాంబయ్య నాయక్ , డా. రామ్మోహన్ గౌడ్ ఫిజికల్ డైరెక్టర్, నెట్ బాల్ కోచ్ , పీ ఈ టీ సుగుణాకర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ధన్వాడలో..



ఊట్కూర్‌లో..


ఊట్కూర్‌లో..

జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి కల్పించాలి

- పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ - నారాయణపేట

ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి కల్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి జనార్ధన్ రెడ్డి అన్నారు. పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధింపబడతాయని ముఖ్యమంత్రి అధికారులను సర్వీస్ రూల్స్ కు సంబంధించిన గైడెన్స్ సిద్ధం చేయాలని ఆదేశించారని, దీని ద్వారా ఉపాధ్యాయులు, జూనియర్ కాలేజీ లెక్చరర్ గా,ఎంఈఓలుగా, డిప్యూటీ ఈవోలుగా, డీఈవోలుగా ,ఏడీలుగా పదోన్నతి పొందడానికి మార్గం సుగమవుతుందని, ఉపాధ్యాయుల చిరకాల కోరిక నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులతో పాటు అన్ని యాజమాన్యాల , గురుకుల సొసైటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు , బదిలీలు ఇప్పించిన ఘనత పీఆర్టీయూ టీఎస్ సంఘానికి దక్కుతుందని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలు కేవలం పీఆర్టీయూ సంఘ ంతోనే సాధ్యమవుతుందని, ఏ సమయంలోనైనా సంఘ పరంగా సేవలను అందించడానికి



జిల్లా శాఖ పట్టణంలో ముందుంటుందని, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పాటుపడే సంఘం అని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల నియామకం, ఉచిత విద్యుత్తు పెండింగ్ బిల్లుల మంజూరి విషయంలో సానుకూల నిర్ణయాన్ని తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పెండింగ్లో ఉన్న 5 డీఏ లను ,పీఆర్సీ పై తగిన ఉత్తర్వులు త్వరలోనే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు నగదు రహిత చికిత్స అందించే విధంగా నూతన హెల్త్ స్కీమ్ త్వరలోనే ముఖ్యమంత్రి చేత ఉత్తర్వులు ఇప్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట పట్టణం, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు ఎం.రఘువీర్, జనార్ధన్, వాణిశ్రీ, జహీరోద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలి

- భరోసా కేంద్ర ఇన్‌చార్జి, సిబ్బంది



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థినులు, ఉపాధ్యాయుల సూచనలూ పాటిస్తూ ఉన్నత లక్ష్యాల పై దృష్టి పెట్టాలని, ఎలాంటి ఆకర్షణలకు గురి కావద్దని, ఎలాంటి వేధింపులకు నిరాదరణకు గురైన బాధిత మహిళలు, బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి లేదా భరోసా కేంద్రం దృష్టికి తీసుకొచ్చి వేధింపుల నుంచి బయట పడాలని భరోసా కేంద్రం కో ఆర్డినేటర్ శివాని అన్నారు. తెలంగాణ పోలీసు విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నడుపబడుతున్న భరోసా సెంటర్ బాదిత మహిళలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు .. గురువారం గోనుపాడు కేజీబీవీ విద్యార్థినులకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, అందుకు ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని అన్నారు. విద్య ప్రాముఖ్యత గురించీ తెలియజేసి బాల్యవివాహాలు, మూడ నమ్మకాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. మహిళల హక్కులు, సాధికారత, మొబైల్స్ వినియోగం దుర్వినియోగంపై తెలిపారు. యుక్త వయస్సులో వచ్చే ఆకర్షణలు , వాటిని అధిగమించడంపై వివరించారు. మహిళా సాధికారత, తల్లి తండ్రుల ప్రాధాన్యత,, పో క్సో కేసుల నమోదు, శిక్షలపై వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, విపత్కర పరిస్థితుల్లో ఆత్మరక్షణ పొందడం గురించి, అత్యవస పరిస్థితులలో వినియోగించే డయల్ -100 , 1098 గురించి విద్యార్థులకు అవగహన కల్పించారు. అనంతరం భరోసా కేంద్రం ద్వారా వేదింపులకు గురయ్యే బాధితులకు వైద్య, న్యాయపరమైన సహాయం పొందే విధానాన్ని వివరించారు. విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే డయల్ - 100 లేదా భరోసా కేంద్రం నం 63039,23257 కు పోన్ చేసి సమచారం అందించాలని వేధింపుల నుంచి బయట పడాలని, బాదితుల వివరాలు గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, భరోసా సిబ్బంది కీర్తి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష బిల్వార్చన

నవతెలంగాణ - మరికల్

మండల కేంద్రంలోని పాత కుర్వగేరి లోని భ్రమరాంబిక మల్లికార్జున ఆలయంలో గురువారంవీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి పాల్గొని ముందుగా శివపార్వతుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపుగా 120 జంటలు లక్ష బిల్వార్చనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పీఠాధిపతులు నేరేడుగం పీఠాధిపతి పంచమ సిద్ధలింగ స్వాములవారు, పక్కిరేశ్వర మఠం పీఠాధిపతి మనిప్ర గురుపాద స్వాములవారు, అడవీశ్వర మఠం కల్హార నందిన్ని పీఠాధిపతి గురు శంభులింగ స్వాములవారు, కేంపిన మఠం పీఠాధిపతి సిద్ధ లింగ స్వాములవారు, శక్తిపీఠ వ్యవస్థాపకులు నారా యణపేట పూజ శ్రీ స్వామి శాంతానంద పురోహిత్ స్వాములవారు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వా ములు మాట్లాడుతూ భక్తి ద్వారానే ముక్తి లభిస్తుందని,ధర్మం, న్యాయం, నిజా యితీగా బతకాలని భక్తులకు సూ చిం చారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగా యత్ అధ్యక్షులు జి.జగదీశ్వర్, కార్యదర్శి లక్కాకుల శివకుమార్, కమిటీ సభ్యులు వీర బసంత్, అయ్యప్ప న్యాయ వాది, రైస్ మిల్ భద్రప్ప, బి వీరన్న రైస్ మిల్ శివ, సోమనాద్రి, మహేందర్, మల్లికార్జున, బద్రు గురూజీ, గ్రామ పెద్దలు, మహిళలు , వీరశైవ లింగయ్య సంఘం కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





ఎమ్మెల్సీ కోదండరామ్‌కు శుభాకాంక్షలు

నవ తెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం ఇటీవల ఎమ్మెల్సీ పదవీ స్వీకరించగా సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్ గురువారం ఆయనను హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురు కుగా పాల్గొని ఉద్యమానికి ఊపిరి పోసిన కోదండరాం చేసిన సేవలను ఏ నాడు మరువకూడదన్నారు. ఉద్యమ కాలంలో హైదరాబాద్ నుంచి ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు నారాయణపేట, మక్తల్ కు వచ్చిన సందర్భంలో తెలంగాణ ఉద్యమం ఏ విధంగా కొనసాగుతుందనే విషయాన్ని ఎప్పటికప్పుడు తెలిపే వారని గుర్తు చేశారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో తన అనుయా యులతో ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు.ఆయన చేసిన ఉద్యమ ఫలితం వల్లనే నేడు తెలం గాణ వచ్చినట్లు తెలిపారు.ప్రజల సమస్య లను చట్టసభల్లో వినిపించేందుకు ఎమ్మెల్సీ పదవి దక్కడం ప్రజల అదృష్టం అన్నారు. చట్టసభలో ప్రజల గొంతు వినిపించి తీరుతారన్నారు. కోదండరామ్ ఎమ్మెల్సీ కావడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు మంచి రోజులు వచ్చాయని ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు సామాజిక కార్యకర్తల తరపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విద్యాశాఖ మం త్రి పదవిని కూడా కేటా యిం చాలని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వ హాయంలో విద్య నిర్లక్ష్యానికి గురైందని వేలాది అధ్యాపక పోస్టులను నింపకుండా విద్యను కుంటు పడేసిందని పేర్కొ న్నారు. రాష్ట్రంలో కుంటుపడిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కోదం డరాం సరైన వ్యక్తి అన్నారు.రాష్ట్ర విశ్వవి ద్యాల యాలను బలోపేతం చేసే ందుకు కృషి చేయాలని, అదేవిధంగా నూతన అసి స్టెంట్ ప్రొఫెసర్ల నియా మ కాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

తహసీల్దార్‌కు వినతి ..

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని ధర్మన్న కుంట చెరువులో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వేసిన మట్టిని తొలగించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ జమిల్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మన్న కుంట చెరువు ఉద్దేశించి సీపీఐ నారాయణపేట జిల్లా నాయకులు కొండన్న మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో ధర్మన్న కుంట చెరువును కొందరు ఆక్రమాదారులు కబ్జాకు గురిచేసి లోగుట్టుగా చెరువు స్థలంను రియల్ ఎస్టేట్‌లో నుంచి విక్రయాలు కొనసాగిస్తున్నారని ఆరో పించారు. చెరువులో నీటిని నిల్వ ఉండకుండా అక్రమదారులు మొర్రం వేయ డం జరిగిందన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నీటి నిలువ నిల్వకుండా కబ్జా దా రులు చేశారని ఆరోపించారు. వెంటనే మరికల్ ధర్మన్న కుంట చెరువులో వేసిన మొర్రంను తొల గించాలన్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని తహసీల్దార్ కోరారు. లేనియెడల సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహి స్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమా ండ్లతో కూడిన వినతి పత్రాన్ని మరికల్ మండల తహసీల్దార్ జమ్మీర్‌అలీకి వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వెంక టేష్, మరికల్ మండల కార్యదర్శి రాము, నాయకులు దేవదాసు, మోహన్ మరికల్, తీలేరు గ్రామాల రైతులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
5
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | ఆగస్టు 30, 2024 | www.navatelangana.com

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమయాత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సీ.పార్థసారథి సూచి ంచారు. గురువారం ఆయన కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగు తుందని స్పష్టం చేశారు.ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లకు సూచించారు. శాసనసభ, పాంమెంటు ఎన్నిక లతో పోలిస్తే, పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నిత త్వంతో కూడుకుని ఉంటాయని, ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలా ంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పార దర్శ కంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిష నర్ హితవు పలికారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపి ంగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయా లన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలు వరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21 న తుది ఓటరు జాబి తాను వెలువరించాల్సి ఉంటుందన్నారు.ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకు ండా ప్రతీ దశలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్ చట్టం-2018 తో పాటు, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అద నపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. అసెంబ్లీ నియో జకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని అన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపిం చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకే చోట ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతిఒక్కరు తమతమ విధు లను సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వాన్ని ఎంతమాత్రం ఉపేక్షించ బోమని కమిషనర్ స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామా గ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలి ంగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండ మైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకో వాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బీ.ఎం. సంతోష్, అదనపు కల ెక్టర్ నర్సింగ్‌రావు,డీ.పీ.ఓ శ్యాంసుందర్, ఆర్.డీ.ఓ. రామచందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు అంకితభావంతో చదవాలి

- కలెక్టర్ బీ ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు సమాజంలో ఉన్నతంగా ఎదగాలంటే ప్రేరణ, పట్టుదల, అంకితభావంతో చదువుకోవాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎం.ఎ.ఎల్.డి డిగ్రీ కళాశాలలో జాతీ య క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సరస్వతీ చిత్రపటానికి పూలమాల వేసి, విద్యార్థులలో ఉత్తేజం నింపేలా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన "ఎం.ఎ.ఎల్.డి స్టూడెంట్స్ వాయిస్" కాలేజ్ మ్యాగజైన్‌ను, జాతీయ స్థాయి అంతర్జాల ఆన్లైన్ క్విజ్ పోటీ, " స్పార్క్స్" పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ ప్రేరణతో,పట్టుదలతో ముందుకు సాగాలని, భవిష్య త్‌లో ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని అన్నారు. విద్యార్థు లలోని సృజనా త్మక తను గుర్తించి వారిని ఉత్తేజపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. నెలలో రెండు సార్లు కాలేజీకి వస్తానని, విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై పోటీ పరీక్షలకు సంబంధించిన సలహాలు, సూచనాలు ఇస్తానని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు బేసిక్స్ నేర్చుకోవడంతో పాటు ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో చదవాలని సూచించారు.యూపీఎస్సీ పరీక్షపై పూర్తి వివరాలు తెలి యజేస్తూ, సమాజం సేవ చేయాలని దృక్పథం తో విద్యార్థులు ప్రిపేర్ అవ్వాలని అన్నారు. యూపీఎస్సీ పరీక్షలే కాకుండా అన్ని సెంట్రల్, రాష్ట్ర పోటి పరిక్షలకు ఆన్‌లైన్ ద్వారా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వొచని సూచి ంచారు. జాతీయ క్రీడా దినో త్సవం సందర్భంగా విద్యార్థులకు శారీరక, మానసికంగా దృఢంగా ఉండే ందుకు క్రీడలు ఎంతగానో సహాయపడతాయని అన్నారు.కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసు కున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానాలుఇస్తూ.. వారిలో చైతన్యం నింపేలా సూచలను చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్. కాలందర్ భాష ,వైస్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్, ఇంగ్లీష్ రిటైర్డ్ లెక్చ రర్ కృష్ణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండలస్థాయి పోటీలు



ధరూర్ : 68వ ఎస్ జీ ఎఫ్ ఐ ధరూర్ మండల స్థాయి కబడ్డీ , ఖో ఖో, వాలీబాల్ పోటీలు గురువారం నాటితో ఘనంగా ముగిశాయి. ఈ పోటీలలో మండ లంలోని ప్రభుత్వ ప్రైవేటు కేజీబీవీ గురుకుల పాఠశాల విద్యార్థులు దాదాపుగా 700 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి డాక్టర్ బీ.ఎస్ ఆనంద్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటు ందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రాముఖ్యత కల్పిస్తుందని అన్నారు. కీడా స్ఫూర్తిని ప్రదర్శించి జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి మీ గ్రామానికి మీ పాఠ శాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాం క్షించారు. ప్రతిభ కన బరిచిన క్రీడాకారులను అభినందిస్తూ మెమెంటోలను డాక్టర్ బీ.ఎస్ ఆనంద్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి జితేందర్ , జడ్.పి.హెచ్.ఎస్ ధరూర్ పాఠశాల ఇంచార్జ్ హె డ్మాస్టర్ రాఘవేందర్ అందించారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకా రులను జిల్లాస్థాయిలో జరిగే పోటీలకు పంపనున్నట్లు మండల కన్వీనర్ వీ. శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడుకృష్ణయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విద్యార్థులకు బహుమతుల ప్రదానం..

ధరూర్వాలీబాల్ గర్ల్స్ అండర్- 14 విభాగంలో ఫస్ట్ ప్రైజ్ ధరూర్ సెకండ్ ప్రైస్ కేజీబీవీ ధరూర్. వాలీబాల్ అండర్ - 17 గర్ల్స్ విభాగం ఫస్ట్ ప్రైస్ సెకండ్ ప్రైస్ జెడ్పీహెచ్ఎస్ ధరూర్ . వాలీబాల్ బాయ్స్ అండర్ - 17 విభా గం ఫస్ట్ ప్రైజ్ జెడ్‌పీ హెచ్ ఎస్ ధరూర్ . సెకండ్ ప్రైస్ జెడ్ పీ హెచ్ ఎస్ ఉప్పేర్ . వాలీబాల్ అండర్ - 14 బాయ్స్ విభాగంలో ఫస్ట్ ప్రైస్ జెడ్ పీ హె చ్ ఎస్ ధరూర్ , సెకండ్ ప్రైజ్ జెడ్ పీ హెచ్ ఎస్ ఉప్పేర్. కబడ్డీ అండర్ - 14 బాలుర విభాగంలో ఫస్ట్ ప్రైస్ సెకండ్ ప్రైస్ అండర్ - 17 కబడ్డీ బాలుర విభాగంలో ఫస్ట్ ప్రైస్ డి వీ బీ , సెకండ్ ప్రైస్ వేద గాయత్రి ఖో ఖో అండర్- 17 బాలికల విభాగంలో ఫస్ట్ ప్రైజ్ టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ , సెకండ్ ప్రైజ్ జెడ్ పీహెచ్ ఎస్ ధరూర్ , ఖో ఖో అండర్ - 14 బాలుర విభాగం ఫస్ట్ ప్రైస్ జెడ్ పీ హెచ్ ఎస్ ధరూర్ , సెకండ్ ప్రైస్ జెడ్పీహెచ్ఎస్ ఉప్పేర్.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

నవ తెలంగాణ - ఉండవల్లి



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక బృందం పనుల తనిఖీలు నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో తిరుపతన్న తెలిపారు. మండలంలోని 16 గ్రామపంచాయతీలో ఉపాధి పనుల తనిఖీ నిర్వహి స్తున్నట్లు గ్రామసభ లు పూర్తయిన అనం తరం ప్రజా వేదిక ద్వారా కార్యక్రమం పూర్తవుతున్నట్లు తెలిపారు. మండలంలో 2024 మార్చి నెల చివరి వరకు జరిగిన పనులపై తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. 47 పనులు .. రూ. కోటి 33 లక్షల రూపాయల నిధులు కట్ చేసినట్లు అధికారుల ద్వారా వెల్లడైంది. ఇప్పటివరకు ఆరు గ్రామపంచాయతీలో గ్రామ సభలు పూర్తి ఎన్ని రోజులు నిర్వహించినట్లు మిగితా గ్రామసభలు పూర్తయినంతరం ప్రజా వేదిక ద్వారా కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీలు , డీఆర్పీలు , వీఆర్ఎస్, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

అర్హులైన రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకట స్వామి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు .. గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రతి రైతుకు షరతులు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని అన్నారు.ప్రస్తుతం రైతులందరికీ కాకుండా రైతు కుటుంబాన్ని ఆధారం చేసుకుని రుణమాఫీ చేస్తున్నామని ప్రకటించడం సరైనది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీకి ప్రస్తుతం అమలు చేస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందని విమ ర్శించారు. రుణమాఫీకి రైతు కుటుంబానికి ముడి పెట్టడం సరికాదన్నారు. రుణమాఫీ అమలు చేయక పోవడంతో రైతు లు బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులకు కూడా స్పష్టమైన సమాచారం సమగ్ర అవగాహన లేదని విమర్శించారు. రుణమాఫీకి కోత విధించడం కోసం రేషన్ కార్డులు , ఆధార్ కార్డులను పరిగ ణలోకి తీసుకోవడం వల్ల ఎక్కువ మంది రైతులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567 లోనే రైతులకు రుణమాఫీ చేయడానికి అనేక లోపాలు ఉన్నాయని , ఇలాంటి జీవోలతో రుణమాఫీ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రైతు భరోసా అమలులో కూడా ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను రూపొందించడం లేదని అ న్నారు . ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికీ రెండు సార్లు రైతు ఖాతాలలో జమ చేయాలని కానీ ఇప్పటికీ పూర్తి స్థాయిలో రైతులందరికీ నగదు జమ చేయ లేదని విమర్శించారు. ఎన్ని ఎకరాల లోపు రైతులకు రైతు భరోసాను అందజేస్తారు.. ఏ ప్రామాణికంగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలలో జమ చేస్తారనే అం శాలపై స్పష్టమైన విధివిధానాల రూపొందించాలని డిమా ండ్ చేశారు. ఖరీఫ్ సీజన్లో నకిలీ విత్తనాల వల్ల సీడ్ పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని , రైతులకు నకిలీ విత్త నాలు సరఫరా చేసిన మధ్య దళారులపై ప్రభుత్వం అధికార యం త్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతు లందరికీ ప్రభుత్వమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రైతులకు కొత్త రుణాలను వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఆధార్ , రేషన్ కార్డుతో సంబంధం లేకు ండా రెండు లక్షలు లోపున్న అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రైతు భరోసా అమలుపై స్పష్టంగా విధి విధానాల ప్రకటించాలని, నకిలీ విత్తనాల వల్ల నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతాంగాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమి స్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నర సింహ , రామక్రిష్ణ, వీరేష్ , అశోక్ , అంజి, ఎల్లప్ప ,మ ల్లేష్,మహేష్, రామాంజనేయులు,నర్సింహులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలను అమలు చేయకపోవడం అంటే రైతులను మోసం చేయడమే అన్నారు. సాగు సంక్షోభం ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. రైతు భరోసా నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలో పూర్తిగా జమ చేయ కుండా అర్హులు ఎవరో అనర్హులు ఎవరు స్పష్టంగా తేల్చకుండా నాన్చుడు ధోరణి విధానం సరైనది కాదన్నారు . మండలంలోని రైతులకు ఎంతమందికి రుణమాఫీ అయ్యి ందో ఎన్ని డబ్బులు మంజూరయ్యాయో అధికారులకు స్ప ష్టత లేదని విమర్శించారు . వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతాంగానికి నకిలీ విత్తనాలు సరఫరా చేసిన మధ్య దళారులపై క్రిమినల్ కేసులు నమో దు చేయాలని డిమాండ్ చేశారు. విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతుల ందరికీ రుణమాఫీ చేసేంతవరకు రైతు భరోసా నిధులను రైతు ఖాతాలలో జమ చేసేవరకు రైతాంగానికి అండగా ఉండి సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మేకల నరసింహులు తి మ్మప్ప పరశురాం గోవిందు ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



జోగులంబ గద్వాలలో...

నవతెలంగాణ - గట్టు

ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని, వానకాలంకు సంబంధించి తక్షణమే రైతు భరోసా డబ్బులు ప్రభుత్వం విడుదల చేసి రైతుల అకౌంట్లో జమ చేయాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా నాయకులు వీవీ నర సింహ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రుణాలు మం జూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీ చేసే టప్పుడు ఎందుకు వచ్చిందని, దీంతో 70 శాతం మంది రైతులు రుణమాఫీ పొందలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఏదైతే రేషన్ కార్డు నిబంధన ఉందో దాన్ని తొలగించి , ఆధార్ కార్డు , బ్యాంకు పాసు బుక్కులు పేర్లు తప్పుగా ఉన్నాయని నిబంధనను ఎత్తివే యాలని డిమాండ్ చేశారు. రైతులు పహనీ ద్వారా ఏదైతే బ్యాంకులో రుణాల పొందారో..

వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ వర్తింపజేయాలని , రుణమాఫీ పొందిన రైతులకు మరల రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా నాయకులు ఏ నర్మదా , మండల కార్యదర్శి ఆంజనే యులు, గట్టు కార్యదర్శి తిమ్మప్ప , శాంతన్న, జయన్న, ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహ సీల్దార్ ఎండీ జుబేర్ మొనద్దీన్‌కి వినతి పత్రం అంద జేశారు. సీపీఐ(ఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని, తక్షణమే రైతు భరోసా డబ్బులు ప్రభుత్వం విడుదల చేసి రైతుల అకౌంట్లో జమ చేయాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీ.వీ నరసింహ మాట్లా డారు. ఈ కార్య క్రమంలో సవరణ తిమ్మప్ప జ యన్న,ఆంజనేయులు,కృష్ణ.కర్ణాకర్‌తదితరులు పాల్గొన్నారు.


గట్టులో..


ధరూర్‌లో..


మల్దకల్‌లో..

శాంతి సంఘ సమావేశాలు నిర్వహించాలి

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ టీ.శ్రీనివాస రావు గురువారం నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించి జిల్లా లో గత నెలలో నమో దు అయిన యూఐ కేసులు, గ్రేవ్ యూఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ , యూఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పీటీసీఎస్‌ఓ కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులోఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయా లన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలి తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. యూఐ ఇసులను పెండింగ్ లేకుండా త్వరగా విచా రణ చేపట్టి కోర్టు లో చార్జీ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. పోక్సో కేసులలో 60 రోజుల్లో పారదర్శకంగా విచారణ చేపట్టి కోర్టు లలో చార్జి షీట్ దాఖలు చెయ్యాలని ఆదేశించారు. ప్రాపర్టీ నేరాలు జరగకుండ రాత్రి సమయాలలో గస్తీ నీ మరింత పకడ్బందీ గా తిరిగేటట్లు చూడాలని, పాత కేసులలో ఉన్న నిందితులను నిరంతరం గమనిస్తూ ఉండాలని సూచించారు. ఉమెన్ మిస్సింగ్ కేసులలో ఏలాంటి కారణాలు ఉన్నప్పటికీ వారిని త్వరగా ట్రేస్ ఔట్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించాలని అన్నారు. ప్రజలు ఆపదలో ఉపయోగించే డయల్ - 100 కాల్స్ పట్ల తక్షణమే నిర్దేత సమయంలో స్పందిం చాలని , ఏలాంటి ఆలస్యం చేయకుండా సిబ్బంది లేదా అధికారులు సంఘటన స్థలానికి చేరి సమస్య లను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పరిధిలో సీసీ కెమెరాల ఆవశ్యకత , ఉపయోగం , ప్రాముఖ్యతపై పోలీస్ అధికా రులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ వి ధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని, పని చేయని సీసీ కెమెరాలను పునరుద్ధరించాలని ఆదేశించారు. సైబర్ బాధితులు



కోల్పోయిన, హెూల్డ్ చేయబడిన డబ్బును కోర్టు అనుమతులు పొంది త్వరగా బాధితుల ఖాతాలోకి చేరేవిధంగా కృషి చేయా లని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివా రణకు బోర్డ్ లు, సూచికలు, సైన్ బోర్డ్ లు, రేడియం బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు.మూల మలుపుల దగ్గర హెచ్చరికల బోర్డ్ లు , స్పీడ్ లిమిట్ బోర్డ్ లు ,ఏర్పాటు చెయాలన్నారు. ఎక్కువ ప్రమా దాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాదాలు జరగడానికి గల కారణాలను గుర్తించి సమస్య పరిష్కా రానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గ్యాంబ్లింగ్, గుట్కా ,గంజాయి ,పేకాట వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు ఎట్టి పరిస్థితుల్లో తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరగకుండా చూడాలనీ ప్రత్యేక నిఘా ఏ ర్పాటు చేసుకోవాలని సూచించారు. ఓవర్ లోడ్ తో ప్రయాణికులను తీసుకెళ్లే వాహనాలపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. రాబోయే పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు మం డల స్థా యిలో శాంతి కమిటీ సమావేశాలు నిర్వహిం చాలని సూచించారు. జిల్లాలో ముఖ్యమైన ప్రదేశా లను గుర్తించి సర్కిల్ సిబ్బంది తో నాగబంది చేపట్టి భారీ వాహనాలను తనిఖీలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీసింగ్లో భాగంగా వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ డీఎస్పీ సత్తయ్య, ఆలంపూర్, శాంతి నగర్ సీ ఐ లు రవి బాబు, టాటా బాబు, గద్వాల్ ఇన్‌చార్జి సీఐ నాగేశ్వర రెడ్డి , జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, డీసీ ఆర్బీ , ఐటీ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

జోగులాంబ గద్వాల :



చిన్నతనం నుంచే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి ప్రాతినిథ్యం వహించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. గురువారం ఇండోర్ స్టేడియంలో జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని హాకీ దిగ్గజం స్వర్గీయ మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలలో పాల్గొనడం విద్యార్థులకు శారీరక మరియు మానసిక ఆరోగ్యం దృఢంగా ఉండేందుకు సహకరిస్తుందని అన్నారు. అలాగే క్రీడలు రోజువారీ జీవితంలో భాగంగా ఉండాలని అన్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో యువత హాకీ వంటి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. 1928, 1932, 1936 ఒలింపిక్స్ లో స్వర్ణ పతకాలు గెలిచిన ధ్యాన్ చంద్ జీవితాన్ని ఆద ర్శంగా తీసుకుని క్రీడల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. అంతేకాకుండా క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ప్రొఫెషనల్ ప్లేయర్స్‌గా ఎదిగి, ఒలింపిక్స్‌కు దేశానికి ప్రాతినిథ్యం వహించాలని ఆకాంక్షించారు. వాకర్స్ అసోసియేషన్ ఫిజికల్ ఫిట్ నెస్ పై అవగాహన కల్పించాలన్నారు. తదుపరి క్రీడలలో విజేతలైన విద్యార్థులకు కలెక్టర్ మెమెంటోలు అందజేశారు. రిటైర్డ్ ఫిజికల్ డైరె క్టర్లను అంతర్జాతీయ స్థాయిలో టైక్వాండో మాస్టర్ కోర్సులో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీహరి, రాష్ట్ర స్థాయి స్వర్ణ పతక విజేతలను సన్మానించారు. ముగిం పులో క్రీడా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, జెండా ఊపి ర్యాలీని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి బీ.ఎస్ ఆనంద్, రిటైర్డ్ ఫిజి కల్ డైరెక్టర్లు, పీ.ఈ.టీలు, విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

యువతకు సర్టిఫికేట్ల అందజేత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రాథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ పొందిన యువతకు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూల మొక్కలను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నెల రోజులు కిందట గద్వాల జిల్లా కేంద్రంలో ఆరె కటిక సంఘం కమిటీ హాల్ నందు ప్రాథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా లోని నిరుద్యోగ యువతకు ఉచితంగా ఉపాధి శిక్షణ భాగంలో ఎలక్ట్రిషన్స్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించి దాదాపుగా 40 మంది విద్యార్థులకు శిక్షణ అందించడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులకు హైదరాబాదులో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్‌ను ఏర్పాటు చేసి ఎంతోమంది యువతకు ఉపాధిని కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. తనవంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిరెడ్డి, జిల్లా ఆరె కటక సంఘం అధ్యక్షుడు అభిలాష్, గద్వాల టౌన్ అధ్యక్షుడు బాలాజీ, ప్రాథం ఫౌండేషన్ కోఆర్డినేటర్ పరిమిల, ట్రైనర్ జగదీష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి, షాదీమూరక్ చెక్కుల అందజేత

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని వివిధ గ్రామంలోని సంబంధించిన కళ్యాణలక్ష్మి షాదీ ము బారక్ చెక్కులను గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. మొత్తం 243 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి / షాదీ మూరక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను గత ఎన్నికలలో ఆశీర్వదించి మరొక్కసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. ఎన్ని కల తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉండేవిధంగా కృషి చేయడం జరుగు తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ కళ్యాణ లక్ష్మి, షాదీముబార్‌కు చెక్కులు పొందేందుకు



నమోదు చేసుకోవాలన్నారు.మహిళలు ఈ కళ్యాణ లక్ష్మి డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , జిల్లా గ్రంథా లయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్యం రెడ్డి, సీతారాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ సింహారెడ్డి, చక్రధర్ రెడ్డి, సింగిల్ విండో వైఎస్ చైర్మన్ విష్ణు, నాయ కులు అజయ్, తూం కృష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, భరత్ రెడ్డి, నారాయణ, సవారన్న , శివరాం రెడ్డి, యా కోబు , ఆంజనేయులు, పురుషోత్తం రెడ్డి, జీవన్ రెడ్డి, జయరాం , ప్రతాప్, వీరేష్ నాయక్ , రాధాకృష్ణారెడ్డి, సుధాకర్ గౌడ్, ఎల్లప్ప, శివారెడ్డి, నరేందర్ మధు నాయకి, వెంకటేశ్వర్ రెడ్డి, శేషాద్రి నాయుడు, రంజిత్,మహేష్,ప్రవీణ్, వీరేష్ ,తిమ్మారెడ్డి, నర్సిం హులు ,శివ, బద్రి తదితరులు పాల్గొన్నారు.